విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, డిసెంబర్ 2023

సృజనాత్మకతను వెలికితీయాలి

విశాలాంధ్ర-డోన్: విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని మండల వైద్యాధికారి ప్రభాకర్ అన్నారు. ఆదివారం డోన్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్స్‌ను ప్రిన్సిపాల్ గీత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం మండల విద్యాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం ఆనందంగాఉందన్నారు. కార్యక్రమం ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలోని ప్రతి గురుకుల పాఠశాలలో పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యార్థినిలకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ గీతాలు మాట్లాడుతూ సుమారు సుమారు 15 రోజుల నుండి కష్టపడిన విద్యార్థినులకు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి.

సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసింది జగన్ సర్కారే..!

ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ

విశాలాంధ్ర -బనగానపల్లె: భవన నిర్మాణరంగం కార్మికులుబోర్డు నిర్వీర్యం చేసి కార్మికులు సంక్షేమ పథకాలు తుట్లు పొడిచిన జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉందారని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సమావేశం లో ముఖ్య అతిథి గా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి శివ బాలకృష్ణ పాల్గొన్నారు. శివ బాలకృష్ణ మాట్లాడుతూ తండ్రిని మించిన తనయుడుగా ఉంటానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి తండ్రి పెట్టిన పథకానికి తూట్లు పొడిచి రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికుల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 దేశవ్యాప్తంగా అమలపుతున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బోర్డును తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. కార్మికుల నుంచి సంక్షేమ బోర్డులో సభ్యత్వం పేరుతో, భవన నిర్మాణ యజమానుల నుంచి సెస్ పేరుతో వసూలు చేస్తున్న వేల కోట్ల నిధులను అత్త సొమ్ము అల్లుడు దానం లాగా జీవో నంబర్ 17 ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, ఇతర ప్రయోజనాలకు మళ్లించుకుంటున్న జగన్ ప్రభుత్వం కష్టజీవుల పక్షపాతినని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుళాయి స్వామి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

లయన్స్ జిల్లా గవర్నర్ నాగేశ్వర రావు యాదవ్

విశాలాంధ్ర - నంద్యాల: అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థలో అంతర్భాగమైన 316 జె రాయలసీమ నెల్లూరు జిల్లాలకు చెందిన లయన్స్ జిల్లా క్యాబినెట్ సమావేశం ఆదివారం నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ నిర్వహణలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి లయన్స్ జిల్లా గవర్నర్ వై.నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షత వహించారు. లయన్స్ జిల్లా వైస్ గవర్నర్లు గౌతం, గోపాలకృష్ణ, ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్ట్ ప్రెసిడెంట్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, క్యాబినెట్ కార్యదర్శి రామరాజు, మాజీ గవర్నర్ డాక్టర్ జి. బాల మద్దయ్య పాల్గొన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ నాగేశ్వర రావు యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల, కడప,అన్నమయ్య, నెల్లూరు, సత్యసాయి జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు, నంద్యాల లయన్స్ క్లబ్ చెందిన సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నంద్యాల లయన్స్ క్లబ్ తరఫున గవర్నర్ నాగేశ్వర రావు యాదవ్, వైస్ గవర్నర్లు గౌతం, గోపాలకృష్ణ, పాస్ట్ గవర్నర్లు చంద్రప్రకాష్, బాల మద్దయ్య లను ఘనంగా సత్కరించారు.

వికలాంగుల సంక్షేమం మరిచిన జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: వైసీపీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వస్తే వికలాంగుల సంక్షేమాన్ని పట్టించుకుంటామని అధికారంలోకి రాగానే వికలాంగులను మర్చిపోయారని విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనందం దేవరాజు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2017లో ప్రతిపక్ష హోదాలో కోవెలకుంట్ల పాదయాత్రలో భాగంగా వచ్చిన జగన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వికలాంగులకు రూ.3వేల పెన్షన్ ఇచ్చేదని ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే రూ.3వేలను పంపిణీ చేయడం పట్ల తాము ఆవేదన చెందుతున్నామని తెలిపారు. వికలాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు ఏమయ్యాయి అని ఒక్క వికలాంగుడికైనా ఇళ్ల స్థలం ఇచ్చారా అని ప్రశ్నించారు. వికలాంగులకు రాజకీయ భవిష్యత్తు కల్పిస్తామని చెప్పి ఓ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఒక్కరికైనా కేటాయించారా అని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. సమావేశంలో సుబ్బరాయుడు, రమణ, ఆలీ, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందించిన ఇరిగెల

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీల్లో ఆడేందుకు థాయిలాండ్ వెళ్తున్న మండల పరిధిలోని ఆర్.కృష్ణాపురంకు చెందిన క్రీడాకారిణి సమీరాను ఇరిగెల సోదరులు అభినందించారు. తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, అధికార ప్రతినిధి సూర్యనారాయణ రెడ్డి తదితరులు అభినందించి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా మొదటి స్థానంలో విజేతగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమీరా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భారీగా కొత్తూరు సుబ్బరాయుడికి విరాళాలు

విశాలాంధ్ర-పాణ్యం: ప్రముఖ శైవ క్షేత్రం వేలాది మంది భక్తుల ఆరాధ్యదైవం మండల పరిధి లోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి 23 గ్రాముల బంగారం గొలుసు, తాళిబొట్టు, వెండి నాగ పడిగే 795 గ్రాముల వెండి నాగపడిగే భక్తులు ఆదివారం వితరణ చేసినట్లు ఆలయ ఈవో రామ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో రామకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలోని కొనిదేడుకు చెందిన గండికోట రామనాయుడు భార్య లక్ష్మీదేవి 20.800 గ్రాముల బంగారు పుస్తల గొలుసు, తాళిబొట్టు అందించారు. నంద్యాల పట్టణముకు చెందిన సురేష్ 2.600 గ్రాముల చిన్న బంగారం చుట్ట పడిగే, కర్నూలు మండలం తాండ్రపాడుకు చెందిన నరేష్ కృష్ణ యాదవ్ 795 గ్రాముల వెండి నాగపడిగే వితరణ చేయడం జరిగిందన్నారు. శ్రీ స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా విరాళంలు అందించినట్లు భక్తులు తెలిపారు. దాతలకు ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు అర్చనలు నిర్వహించి సత్కరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానఅర్చకులు నారాయణస్వామి, సిబ్బంది దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ప్రజలకు లబ్ధి

విశాలాంధ్ర - వెలుగోడు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఎంపీడీవో అమానుల్లా అన్నారు. మండలంలోని వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రజలకు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాల గురించి ఏ.ఓ పవన్ కుమార్ వివరించారు. రైతుకి యూరియాకు సబ్సిడీ కింద రూ.2 వేలు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు వాటా కింద కేవలం రూ. 267లు మాత్రమే చెల్లించాలన్నారు. ఉజ్వలగ్యాస్ పథకం కింద లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వేల్పనూరు సర్పంచ్ సర్దార్‌మియా, రేగడగుదూర్ సర్పంచ్ రజియాబీ, కార్యదర్శి సుంకన్న గ్రామపెద్దలు ప్రభాకరరెడ్డి, నందిరెడ్డి రామిరెడ్డి, హెల్త్ డిపార్ట్మెంట్, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే ప్రహరీ గోడ నిర్మాణం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఆదివారం గాంధీనగర్ వెళ్లే దారికి అడ్డంగా ప్రహరి గోడ నిర్మాణం చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. 15 ఏళ్లుగా గాంధీనగర్‌కి వెళ్ళటానికి ఈరోడ్డు మెయిన్ రోడ్డని ప్రజలు చెప్తున్నారు. పంచాయతీ వారు కూడా సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. 1000 ఇండ్లకు ఇదే దారి గతంలో లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రజలు వాపోతున్నారు. ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తాలుకా తెలుగుదేశం పార్టీ యువనేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శోభానాగిరెడ్డి కాలనీ, రామదాస్ వీధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆశీర్వదించాలన్నారు. కౌన్సిలర్ హుస్సేన్‌బాషా, రామశేఖర్ రెడ్డి, శంకరయ్య, గుండామని తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శ్రీశైలం

పుణ్యనది స్నానాలు ఆచరించి..భక్తి శ్రద్ధలతో పాతాళగంగలో వదిలిన కార్తీకదీపాలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాస చివరి ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు దేశ నలుమూల నుండి శైవక్షేత్రం చేరుకొని పవిత్ర పాతాళగంగలో పుణ్యా స్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేం దుకు వేకువ జాము నుండి క్యూ లైన్‌లో వేచి ఉన్నారు భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ అధికారు లు అందుకు అనుగుణంగా ఆలయ వేళలో మార్పులు చేసి, భక్తులందరికీ కూడా త్వరగా స్వామి అమ్మ వాళ్ళ దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టారు. క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తుల సౌకర్యం పాలు అల్పాహారం, బిస్కెట్లు,తాగునీరు అందిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టి లో ఉంచుకొని ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. భక్తులకు తగినంత లడ్డు ప్రసాదాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు కార్తీకదీపాలను భక్తులు వెలిగించుకునేందుకు గంగాధర వద్దపం వద్ద శివమాడ వీధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు స్వామి అమ్మవార్ల దర్శనానికి నాలుగు నుండి ఐదు గంటల సమయం పడుతుంది నేడు చివరి సోమవారం కావడంతో పుష్కర్ నీ వద్ద పుష్కరిణి హారతి లక్ష దీపత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్య నిర్వహణ అధికారి డి పెద్దిరాజు తెలిపారు.

బియ్యం ప్యాకెట్లు...గోధుమ రవ్వ ప్యాకెట్ల వితరణ

విశాలాంధ్ర -బనగానపల్లె: అనాథలు, అభాగ్యుల ఆకలి కేకలు చూసి చలించి పోయిన బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి రూ.3 లక్షల సొంత నిధులతో 6నెలలకు సరిపడా సన్న బియ్యం, నాణ్యమైన గోధుమ రవ్వను అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్గుల్‌లోని మాతృదేవోభవ ఆనంద ఆశ్రమం గురించి కొన్నిసామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఆయన ఇటీవల ఆశ్రమాన్ని స్వయంగా సందర్శించారు. ఆశ్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 120మంది అనాథ, అభాగ్యులు ఉన్నారు. వారు ఉండేందుకు వసతి ఉన్నా తినేందుకు సరైన ఆహార ధాన్యాలు లేవని ఆశ్రమ నిర్వాహకులు గట్టు.గిరి రాజారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తమ వంతుగా ఏదైనా సాయం చేయాలని గిరి కోరిన వెంటనే స్పందించిన బీసీ బనగానపల్లెకు వచ్చిన వెంటనే రూ. 3లక్షల విలువ చేసే సన్న బియ్యం 80 ప్యాకెట్లు, నాణ్యమైన 20 ప్యాకెట్ల గోధుమ రవ్వను లారీ ద్వారా ఆశ్రమానికి జెండా ఊపి పంపించారు. గతేడాది క్రితం భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని అనాథ శరణాలయానికి రూ. 3 లక్షల సొంత నిధులతో 100 ప్యాకెట్ల సన్న బియ్యాన్నిపంపించడం జరిగిందన్నారు. బురా నుద్దీన్, అల్లా ప్రకాష్, శేషారెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, రమణ, సుబ్బారాయుడు, భాస్కర్, అత్తర కలం, భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర, ఇస్మాయిల్ ఖాన్, విజయ నాగేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎంపీ గంగుల

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పవిత్ర పుణ్యక్షేత్రంమైన అహోబిలంలో నరసింహా స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా ఆదివారం విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవ మూర్తులు శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాదస్వాములు కొలువుంచి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. క్షేత్రంలోని నవనారసింహ ఆలయాల్లో ప్రత్యేక అభిషేక అర్చనలు జరిపారు. భక్తులు నల్లమల అటవీప్రాంతంలోని నవ నరసింహ స్వాములను దర్శించుకొని దిగువ అహోబిలంలో నిర్వహించిన స్వాతివేడుకల్లో పాల్గొన్నారు. స్వాతిని పురస్కరించుకొని దాతలు క్షేత్రంలోని పలు ప్రాంతాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. దిగువ అహోబిలంలో రంగ మంటపంలో సుదర్శన హోమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్లను జీపీఏ సంపత్, ఓ.ఎస్.డి.శివప్రసాద్‌లు పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలు దేవస్థానం ప్రధాన అర్చకులు కేవీ వేణుగోపాల్, అర్చకులు నిర్వహించారు.

ఎమ్మెల్యే నాని, మాజీ ఎంపీ గంగుల పూజలు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఆదివారం ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పూజలు జరిపారు. దిగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి, అమృతవల్లి అమ్మవార్లకు పూజలు చేసి స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈస్వాతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి సతీమణి గంగుల ఇందిర, బలిజ కాపు అన్న సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధురం..మధురం..చిన్ననాటి జ్ఞాపకాలు

విశాలాంధ్ర-అవుకు: అది ఒక పవిత్ర ప్రదేశం, అక్కడి నుండి వెళ్లిన వారు అందరూ మేధావులుగా అయ్యారు. దానినే పాఠశాల అంటారు. అలాంటి పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసి 40 ఏళ్ల తర్వాత మళ్లీ కలసుకొని గుర్తుకొస్తున్నాయి అంటూ పాత జ్ఞాపకాలు, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వివరాలలోనికి వెళితే 1984-85 విద్యా సంవత్సరంలో అవుకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు పాఠశాల క్రీడా మైదానంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాడు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మృతిచెందిన గురువులు, తమ తోటి విద్యార్థుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. విద్యార్థులు ఒక్కొక్కరుగా తమ అనుభవాలు, ప్రస్తుతం రాణిస్తున్న వారి వారి అంశాలు మిత్రులతో పంచుకున్నారు. నాటి గురువులు ఐ.వి.పక్కిరెడ్డి, మేడం పార్వతీశం, సుబ్బరాయుడులను ఘనంగా సన్మానించారు. విద్యను అభ్యసించిన పాఠశాల నేడు బాలికల, బాలుర ఉన్నత పాఠశాలగా విడిపోయింది. బాలికల పాఠశాలకు పది కుర్చీలు, బాలుర ఉన్నత పాఠశాలకు పది కుర్చీలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో వకులాదేవి, గీతా సుబ్బలక్ష్మి, కాంచన, సుధామని, కన్యాకుమారి, ధనలక్ష్మి, లీలావతి, జీవీ సుబ్రహ్మణ్యం, రామసుబ్బయ్య, భాస్కరశాస్త్రి, శ్రీనివాసులు, వాయునందన్ గౌడ్, రహీం,రమణ, వేదాంతు, రామపుల్లయ్య, మహానంది, వెంకట శివుడు, రత్నమయ్య, నాగసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాయల్టీ తనిఖీ కేంద్ర ఎత్తివేతను విస్మరించిన కాటసానిపై ఫైర్

తాగునీటిని అందించడం లేదంటూ వైసీపీపై విమర్శ

టీడీపీని ఆదరించండి అండగా ఉంటా - మాజీ ఎమ్మెల్యే బీసీ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా అభివృద్ధికి బాట వేస్తానన్నారు. కనీసం గ్రామిణులకు తాగునీటిని అందించలేని దుస్థితిలో ఎమ్మెల్యే కాటసాని ఉన్నారని విమర్శించారు. ఆదివారం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'కార్యక్రమంలో జనసేన- టీడీపీ నాయకులు,అభిమానులతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్సు చార్జీలు,విద్యుత్ ఛార్జీలు పెంపుతో పాటు నిత్యవసర ధరలు ధరల పెరుగుదలతో సతమతమవుతున్న విషయాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ పెరిగిన ధరలతో వైసీపీ ప్రభుత్వంలో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామంలో 95% నాపరాల పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని, గుదిబండగా మారిన రాయల్టీ చెక్ పోస్ట్ ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందిన తర్వాత కాటసాని విస్మరించారన్నారు. కాటసాని మాటలను నమ్మి ఓట్లు వేసిన నాపరాతి కూలీలు,యజమానులను మోసం చేసిన ఘనత అయనదే అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాయల్టీ తగ్గింపుతో పాటు డిఎంఎఫ్‌ను కూడా తగ్గించి ఆదుకున్నామన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటిని కూడా అందించలేని దుస్థితిలో ఎమ్మెల్యే కాటసాని ఉన్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అందించిన గత ఎన్నికల్లో గ్రామస్తులు తనకు అన్యాయం చేశారని ఆ తప్పు ఇప్పుడు చేయవద్దన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమ అభివృద్ధికి పాటుపడతామన్నారు. అందుకు మీరు చేయాల్సినది ఒక్కటే 2024 ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి, ఐ.వి. పక్కిరారెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, నారాయణ రెడ్డి, పెద్దరాజు,రవిప్రకాష్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, వీసీ రెడ్డి, వీరాంజి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీ విజేతలు వీరే..!

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో హనీఫ్ నగర్‌లో ఉన్న రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు పతకాలు ట్రోఫీలు అందజేశారు. జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో జిల్లాచెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి నాగరాజు వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో సలీం, మణికుమార్, షేక్ అద్నాన్, అమీన్, దీక్ష శ్రీ, యుగంధర్ విజేతలుగా నిలిచారు.

నేడు 'జగనన్నకు చెబుదాం-స్పందన'

విశాలాంధ్ర -నంద్యాల రూరల్: జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో 'జగనన్నకు చెబుదాం-స్పందన' కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం నేడు ఉదయం 9 గంటలకు జరుగుతుందన్నారు. జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలోనూ యథాతథంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భూ పంపిణీ కార్యక్రమం

విశాలాంధ్ర- బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లె పొదుపు భవనంలో జగనన్న భూ పంపిణీ కార్యక్రమం ఆదివారం తహసీల్దారు కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్‌రెడ్డిలు హాజ రయ్యారు. అనంతరం లబ్ధిదారులకు భూ పంపిణీ పటాలను ఎమ్మెల్యే కాటసాని చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలో పలుకూరు, రామతీర్థం, చెరువు పల్లె, బీరవోలు గ్రామాలకు సంబంధించి 532మంది లబ్ధిదారులకు 869. 99 ఎకరాల భూ పంపిణీ కార్యక్రమం తన చేతుల మీదుగా చేపట్టడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కాటసాని చెప్పారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కాలనీకి చెందిన మంగలి చిన్న వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రమాద వశాత్తు పొలంలో విద్యుదా ఘాతానికి గురై మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు ఆది వారం జనసేన పార్టీ యువనేత ఇరిగెల ప్రతాపరెడ్డిని ఆశ్రయించారు. కుటుంబ పెద్దగా ఉన్న వెంకటేశ్వర్లు మృతి చెందడంతో కనీసం ఇప్పటవరకు వైయస్సార్ బీమా తక్షణ సహాయం అయినా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి భార్య మహిళా పొదుపు గ్రూపులో ఉందని వెంకటేశ్వరపురం గ్రామానికి ఇతర రైతుల పొలానికి పిచ్చికారి చేసేందుకు వెళ్లి మృతి చెందాడని వ్యవసాయ మరియు విద్యుత్ శాఖల నుండి తమకు న్యాయం చేయాలని వారు అర్జీ మూలకంగా జనసేన యువనేతకు అందజేశారు. మండల కేంద్రంలోని నాలుగు ఐదు వార్డులలో ఇరిగెల ప్రతాప్‌రెడ్డి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబు-పవన్ ల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ- జనసేన బలపరిచే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పషుల నరేంద్రయాదవ్, పేసరాయ్ చాంద్ భాష, గౌస్, ఇబ్రహీం, తేజ,నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కార్యవర్గం పాటుపడాలి

విశాలాంధ్ర - నంద్యాల: దేవాలయ అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటుపడాలని, దేవాలయాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించాలని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయాల్లో పవిత్రతను కాపాడాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవాలయంలో నూతన కార్యవర్గ అభినందన సభ జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ పట్టణంలో పురాతన దేవాలయం శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవాలయమని, ఆ అమ్మ వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని ఆయన కోరారు. కమిటీ సభ్యులుగా ఆ అమ్మ వారికి పూజలు చేసుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు ఖండే శ్యాం సుందర్‌లాల్, కలాం బాష, సాదిక్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పి. సుబ్రహ్మణ్యం, పుర ప్రముఖులు నెరవాటి సత్యనారాయణ, బైసాని రమేష్, మేడా లక్ష్మయ్య, నెరవాటి రవితో పాటు పాలకమండలి చైర్మన్ ఆరవేటి శ్రీనివాసులు, ధర్మకర్తలు విజయ కుమార్, నాగమణి బాయి, ప్రతాప్, వరలక్ష్మి, లింగమ్మ, లక్ష్మి, ఈవో వెంకట రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11,డిసెంబర్ 2023

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: కరువు సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి సమావేశం లక్ష్మిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండి పోయి ఎన్నడూ లేని విధంగా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 440 మండలాలలో కరువు ఏర్పడితే ప్రభుత్వం కేవలం 103 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి, ఇంతవరకు కరువు సహాయక చర్యలు చేపట్టింది లేదని విమర్శించారు. గ్రామాలలో ఉపాధి పనులు లేక ప్రజలు వలసలు వెళుతున్నారని, వలసలను నివారించి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ ఈనెల 18,19 తేదీలలో ఎమ్మిగనూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పదవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. రాజా సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు పంపన్న గౌడ్, నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు పెద్ద ఈరన్న, ఉమాపతి, గౌరవ అధ్యక్షులు కారన్న, ఆలూరు నియోజకవర్గం రైతు సంఘం కార్యదర్శి నాగేంద్రయ్య, నాయకులు రవి మోహన్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కౌతాళం : ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జిల్లాలలో కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించిందని కానీ అందుకు సంబంధించిన సహాయక చర్యలు మాత్రం ముందుకు సాగడం లేదని , కావున వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. గౌరవ ముఖ్యమంత్రి రైతు రెండు లక్షల వరకు మాఫీ చేస్తానని మళ్లీ ఎలక్షన్లు సమీపిస్తున్న ఇంతవరకు ఆ ఊసే లేదని వారు అన్నారు. ఈనెల ఎమ్మిగ నూరు లో 18,19 జరుగు మహాసభలను రైతు సోదరులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ భాస్కర్ యాదవ్ అన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొంటారని రాష్ట్రంలో రైతుల దయానియా పరిస్థితులు ఒక పక్క సరైన వర్షాలు లేక, ఒకపక్క అతివృష్టి తుఫాన్లతో రైతులు అల్లాడిపోతుంటే వైసిపి ప్రభుత్వం మాత్రం ఏమి పట్టించుకోవడంలేదని ప్రజల సమస్యల పైన గళం విప్పడానికి ఈ రైతు సంఘం మహాసభను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. అనంతరం కౌతాళం మండల కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా...నాటు సారా తయారీ

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సారా బట్టీలు
- కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్న సారా ప్యాకెట్లు
- పట్టించుకోని అధికారులు

పొలాల గట్టున ఏర్పాటు చేసిన సారా బట్టి

గ్రామంలో దర్శనమిస్తున్న సారా ప్యాకెట్లు

విశాలాంధ్ర - కల్లూరు : యధేచ్ఛాగా నాటు సారా తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టించుకునే నాధుడే కరువాయాడనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మండల పరిధిలోని కొల్లంపల్లి తాండ, ఓబులాపురం తాండ, ఓబులాపురం, యాపర్లపాడు, ఎర్రక త్వబైరాపురం తదితర గ్రామాల పరిధిలో సారా వ్యాపారులు బట్టీలను ఏర్పాటు చేసుకుని సారా తయారు చేస్తూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగిస్తున్నారు. ఊట తయారు చేసేందుకు బెల్లం, నవసగరం, అగ్గిపుల్లలు మైత , యూరియా, సారా చెక్క తదితర వాటిని సారా తయారీ లో వాడుతున్నారు. వాటిని వాడడం వల్ల సారా కిక్కు ఎక్కువగా ఇస్తుందని వాడుతున్నారు. సారా సేవించిన మద్యం ప్రియులు మాత్రం తక్కువ సమయంలోనే రోగాలకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మద్యం బాబుల కుటుంబీకులు కాబోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం మంది ప్రజలు రోజువారి కూలీలుగా పనులు చేసుకుని అలసట చెందడంతో తక్కువ ధరకు సారా ప్యాకెట్లు అందుబా టులో ఉండడంతో అనేకమంది మద్యం ప్రియులు సారాను సేవిస్తున్నారు. రాత్రి సారా సేవించిన వ్యక్తులు మళ్లీ ఉదయం సారా సేవించక తప్పడం లేదని లేకపోతే విపరీతమైన తలనొప్పులు కాళ్ల చేతులు పీకడం తదితర సమస్యలు ఏర్పడుతున్నాయని వాటి వల్ల పనులకు కూడా వెళ్లలేని పరిస్థితిలో దాపరిస్తున్నాయని మద్యం బాబులు పేర్కొంటున్నారు. ఒక్కసారి సారా తాగడం అలవాటు పడితే నిత్యం సారతాగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కుటుంబాల యజమానులు మద్యం మత్తులో తుల్లతూగడంతో వారి కుటుంబాలు గడవక వీధిన పడ్డాయని అనేక గ్రామాలలోని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళ్ళముందు తమ పిల్లలు మద్యంకు బానిసలై వారి పిల్లలను చదివించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇప్పటికే అనేక కుటుంబాలు కుటుంబ పెద్దలను కోల్పోయి బిక్కుబిక్కుమంటూ కుటుంబాలు గడవక జీవనం సాగిస్తున్నారని మద్యం బాబుల కుటుంబీకులు వాపోతున్నారు. కొంతమంది తగిన మైకంలో వీధుల్లో తుల్లా తోగుతూ తిరుగుతున్నారని, కాలనీలలో ఉండేందుకు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామాలలో సారాబట్టీలు వందల సంఖ్యలో పుట్టుకొచ్చి సారా తయారుచేసి వారి వ్యాపారాలను జోరుగా సాగిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు మండిపడుతున్నారు. సారా నియంత్రించడంలో పోలీస్, అబ్కారి శాఖ అధికారులు విఫలం చెందారని సారా తయారీదారులు ఇచ్చే మామూలకు అలవాటు పడి తండాలకు చుట్టపులా వచ్చి వెళున్నారే తప్ప సారా తయారీని పూర్తిస్థాయిలో నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. తయారైన సారాను మండలంలోని ఆయా గ్రామాలలో నెల కొల్పుకున్న సారా కేంద్రాలకు రాత్రి వేళల్లో ప్రత్యేక వాహనాల్లో సరఫరా చేసి వారి వ్యాపారాలను స్వేచ్ఛగా నిర్వహిస్తున్నారు. సారా ప్యాకెట్లు 100కు 4 ప్యాకెట్లు చౌకగా దొరకడంతో అనేకమంది ప్రభుత్వ దుకాణాల్లో మద్యం సీసాలు అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయలేక చౌకగా దొరికే నాటు సారా కొనుగోలు చేసుకుని సేవిస్తున్నారు. డ్రైనేజీ కాలువల్లో నాకు సారా ప్యాకెట్లు ఎక్కడ చూసిన దర్శనమిస్తున్నాయి. కుప్పలు కుప్పలుగా తాగి పడేసిన సారా ప్యాకెట్ కవర్లు గ్రామాల్లో కనిపిస్తున్నాయి. తయారుచేసిన సారాను ట్రైర్లలో, బిందెల్లో, కూరగాయల వాహనాల్లో, వాటర్ క్యాన్లలో సారాను అధికారుల కళ్ళు గప్పి స్వేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు. కాలం చెల్లిన దీక్ష ప్రవాహనాలను సారా సరఫరాకు ఎక్కువ శాతం వ్యాపారులు ఉపయోగిస్తున్నట్లు అధికారులు ఎవరైనా వెంబడించిన ఆ వాహనాలను వదిలేసి వెళ్తున్నారు. వాహనాలకు ఎలాంటి రికార్డులు ఉండకపోవడంతో యజమానులను గుర్తించడం సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం చెందుతున్నారు. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్లోని పలు పట్టణాలకు సారాను సరఫరా చేసి వ్యాపారాలు జోరుగా సాగిస్తున్నారు. గత నెల రోజుల క్రితం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంలో సారా ప్యాకెట్లకు మంచి డిమాండ్ ఉండటంతో అధిక శాతం సార తయారుచేసి సరఫరా చేసి లక్షలు అర్జించినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాటు సారా స్థావరాలపై దాడులు చేసి సారా వ్యాపారాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాల్సిని ప్రజలు పేర్కొంటున్నారు.

రాబోవు ఎన్నికల్లో టీడీపీదే విజయం..బీటీ నాయుడు

విశాలాంధ్ర - గూడూరు : మండలం పరిధిలోని జుల్లకల్ గ్రామంలో ఆదివారం మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు,నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్ హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మానిఫెస్టో ప్రజలకు వివరించి పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు, పార్లమెంట్ అదికార ప్రతినిధి దండు సుందర్రజు , నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి, మునుగాల గోపాల్, తులసి కృష్ణ,చందు, అరిఫ్ బాషా,యూనిట్ ఇంఛార్జి లు సురేంద్ర గౌడ్, నవ కాంత్, ఆరిపు బాషా తదితర టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-గోనెగండ్ల : గోనెగండ్ల పోలీసు స్టేషన్, రికార్డులను డీఎస్పీ సీతారామయ్య తనిఖీ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన లోని ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య గోనెగండ్ల పోలీసు స్టేషన్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల పోలీసు స్టేషన్ లో రికార్డులు చెక్ చేశారు. మండలంలో ప్యాక్షన్ గ్రామలను గురించీ అడిగి తెలుసుకున్నారు.పోలీసు స్టేషన్,రికార్డులను,తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐ తిమ్మారెడ్డి ని కూడా డీఎస్పీ సీతారామయ్య అభినందించారు.ఎమ్మిగనూరు సీఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ తిమ్మారెడ్డి, ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు,తిమ్మారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని సిపిఐ 1.వ వార్డు మెంబర్ బి.సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పట్టణంలో 20 వార్డులు ఉన్నాయని అనేక వార్డులలో వివిధ సమస్యలు పేరుకుపో యాయని, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఉండడం వల్ల ఏసమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.జిల్లా అధికారులు స్పందించి తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు.

ఉల్లాసపరితంగా కార్తిక వనభోజనం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా భగీరథ ఉప్పర సంఘం కార్తీక వనభోజనాలను కర్నూలు నగరం వివిఎస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు.కర్నూలు జిల్లా అధ్యక్షుడు బి సత్యన్న అధ్యక్షతన ఈ వనభోజన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా వావిలాల కృష్ణమూర్తి, సిల్వర్ జూబ్లీ కాలేజీ ప్రొఫెసర్ పార్వతి దేవి, ఎక్స్ సైస్ సిఐ, మాజీ జిల్లా అధ్యక్షుడు కోడుమూరు రాముడు, ఏపీ వీరన్న తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సగరులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సగరులు అన్ని రంగాలలో ఎదగాలని,మన హక్కుల కోసం పోరాటం చేయాలని,మనము భగీరథ వారసులమని నిరూపించాలని చెప్పారు. సమావేశం అనంతరం మహిళలలకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రౌడీ షీటర్ లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - దేవనకొండ : మండలం లోనీ పలువురు రౌడీ షీటర్ లను ఆదివారం దేవనకొండ ఎస్సై భూపాలుడు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ నేరాలలో రౌడీ షీట్లుగా ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, ఒకవేళ లా అండ్ ఆర్డర్ కు అంతరా యం ఏర్పడే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీ డీ యాక్ట్ లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రన్ మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-పత్తికొండ: కేరళ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కణం రాజేంద్రన్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో కణం రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ రాజేంద్రన్ ఆకస్మిక మృతి కమ్యూనిస్టు, ప్రగతిశీల ఉద్యమానికి తీరనిలోటని, రాజేంద్రన్ తన జీవితాన్ని పార్టీకి ప్రజలకు సేవలు అందిస్తూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది కేరళలో ఎల్డిఎఫ్ ప్రభుత్వం విజయానికి ఎంతగానో తోడ్పాటు నందించారన్నారు.రాజేంద్రన్ ప్రజల పక్షాన అనేక ఉద్యమా లు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మన్నలను పొందారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. రాజేంద్రన్ ఆత్మకు శాంతి కలగా లని తమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు కారన్న, కృష్ణయ్య, ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, నాయకులు వెంకటరామిరెడ్డి, జోహారాపురం కాశీ, హనుమేష్, మాదన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

ఎస్.టీ.యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కర్నూలు : ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం స్థానిక ఖాన్ ఎస్ టి యు భవనం నందు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి అధ్యక్షతన జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, పూర్వపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కౌన్సిల్ అనంతరం జిల్లా ఎన్నికలు జరిగాయి. జిల్లా ఎన్నికల పరిశీలకులుగా అనంతపురం జిల్లా నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్, ఎన్నికల అధికారిగా సత్యసాయి జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ వ్యవహ రించారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ గోకారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.కే జనార్ధన్ జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఐ రామ్మోహన్ రెడ్డి లు 2024,2025 సంవత్సరాలకు మరొకసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా కే.తిరుమల్ రెడ్డి, సంయుక్త అధ్యక్షులుగా పి.నాగేంద్రప్ప, ఎం.రామానుజులు, బి.నాగేశ్వరరావు, ఉపా ధ్యక్షులుగా ఎం రామ్మోహన్, ఎస్ గోవింద నాయక్, వి.రమేష్ నాయుడు, కే.హనుమంత రెడ్డి ఎం శ్రీధర్, పి నాగభూషణం లు అదనపు ప్రధాన కార్యదర్శులుగా ఎం సి.సుంకన్న, పి.నాగభూషణం కార్యదర్శులుగా టీ.చంద్రశేఖర్, బి.టి కలందర్, ఎం శేఖర్ ,ఏసీ మాదన్న, వి.నాగరాజు, బి.గోపాల్ వెంకటరాముడు ఎంబి కళ్యాణి ఆర్థిక కమిటీ సభ్యులుగా బి.రామాంజనేయులు చంద్రశేఖర్ ఎస్ శ్రీనివాసులు దేవదాసు జిల్లా వాణి కన్వీనర్ గా ఈ రామచంద్ర కో కన్వీనర్ గా నరసింహుడు మహిళా కన్వీనర్ గా కే లక్ష్మీదేవి మైనారిటీ కన్వీనర్ గా పి ఉస్మాన్ సిపిఎస్ కన్వీనర్ గా గోవిందు రాష్ట్ర కౌన్సిలర్ గా హెచ్ తిమ్మన్న బాబయ్య సువర్ణలత జి.బసవరాజు వెంకటేశ్వర్లు సి నాగరాజు ఎస్ లోక్యా నాయక్ ఎల్లప్ప జి వీర చంద్ర యాదవ్ ఈ రాముడు బి సుంకన్న కే.సత్యనారాయణ బి.నాగరాజు ఎం ఇస్మాయిల్ వైవి భాస్కర్ కే భారతి బీమహదేవప్ప తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తదనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి టికే జనార్ధన్లు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఎల్లవేళలా విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు.

దళితులపై దాష్టికాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూల్ నగరం నందలి 19 వ వార్డులో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ నందు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశంజరిగింది.ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్, నగర అధ్యక్ష,కార్యదర్శులు కుమార్ రాజా, రామచంద్రలు మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు గిరిజనులపై దాష్టికాలు పెరిగాయని వారన్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఎన్.సి.ఆర్.బి.సి వెల్లడించిందని వారన్నారు. దళిత గిరిజనులపై నేరాలు,గోరాలు పెట్రేగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా దళితులపై దాడులు అధికమైనవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులను అరికట్టాలని వారు అన్నారు. అనంతరం శాఖ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, శీను,కమిటీ సభ్యులుగా సుబ్బయ్య, రామకృష్ణ, సువర్ణ,అంజినమ్మ రూతమ్మ,ఆదిలక్ష్మి, చిట్టెమ్మ, రామకృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది.

రైతుల మహాసభను జయప్రదం చేయ్యండి

విశాలాంధ్ర - కల్లూరు : జిల్లాలో 18,19 న ఎమ్మిగనూరు లో జరిగే 10 వ మహాసభను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి నాయకులు దంభోళ్లం శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని, బొల్లవరం,పెద్దటేకూరు ,దొడ్డిపాడు, చిన్నటేకూరు తదితర గ్రామాలలో ఇంటింటికి తిరిగి రైతులకు రైతు కూలీలకు మహాసభల గురించి సభ్యత్వాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు జిల్లాలో మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లాలో అధికార పార్టీ నాయకుల బినామీ పేర్లతో ఉన్న మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు భూములను పంచాలని ప్రభుత్వం ద్వారా వచ్చే ఎరువులు విత్తనాలు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దటేకూరు పుల్లన్న, దొడ్డిపాడు భాష, పెద్దటేకూరు భాష,మహిళలు మణెమ్మ,రబియా,రాంబాబు పాల్గొన్నారు.

ప్రతి మనిషి మానవత విలువలతో జీవించాలి

విశాలాంధ్ర - కౌతాళం : జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాను సందర్శించిన ఢిల్లీ కాజా నిజాముద్దీన్ ఔలియా పీఠాధిపతి సయ్యద్ కాజా మొహమ్మద్ సామి దర్గాలు సందర్శించి ఖాదర్ లింగ స్వామి పీఠాధిపతి సయ్యద్ ఖాదర్ బాషా, ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతిహాలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో,, ఆయురారోగ్యాలతో,, కుల మతాలకు అతీతంగా కౌతాళం ఖాదర్ లింగ స్వామి సన్నిధిలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం చాలా ఆనందదాయకమని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన మస్జిద్ ఏ హదీర్ చూసి వారు ప్రత్యేక గ్రంథం కురాన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు మురీదులు, ఆయా మసీదుల పెద్దలు పాల్గొన్నారు.

మండలాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామ పరిధిలోని కళ్యాణ మండపానికి, వివిధ కాలనీలకు 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైసీపీ మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో ఏదైనా రోడ్లు,అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెలిమి చెలిమెల నారాయణ,వెంకటాపురం రామంజి, తిప్పన్న ,పెద్దయ్య, మహాలింగడు మునిస్వామి, ఎర్రమల తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులను కాపాడుకుందాం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం తీర్మానం సందర్భంగా భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ హాజరై వారు మాట్లాడుతూ హక్కుల సంరక్షణలో 152 దేశాలలో ఇండియా 75 అని 2012 ర్యాంకు ఉంటే ఏపీ లో మాత్రం అక్రమ కేసులు పెడుతూ పోలీసులు సుప్రీంకోర్టు మార్గదర్శలు పాటించకుండా ప్రజల హక్కులు కాలరాస్తున్నాయని అన్నారు. చట్టం న్యాయం ధర్మం ప్రజలకు సమానంగా కాపాడి ప్రభుత్వాలు చొరవ చూపాలని అలాగే న్యాయవ్యవస్థల ద్వారా హక్కుల ఉలంగనాపై పరిరక్షించుకునే న్యాయవాదులు కీలకపాత్ర వహించేలా మానవ హక్కులను పరిరక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ నాయకులు పి. దస్తగిరి, ఈ. రాజేష్, జి. శ్రీనివాసులు ఈ. శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశానంటుతున్న బియ్యం ధరలు

విశాలాంధ్ర - హొలగుంద : హొలగుంద మండలంలో ప్రవహించే ఎల్ఎల్సీ దిగువ కాలువ, వేదవతి నది, బోరు బావుల ద్వారా రైతులు సోనారకం ఆర్ఎన్ఆర్,కల్చరల్ వరి ధాన్యాన్ని ఖరీఫ్ సీజన్లో పండిస్తున్నారు . మండలంలో వరి కోతలు ముమ్మరంగ సాగుతున్నాయి. దీనితో వరిగడ్డి తో పాటు బియ్యం ధరలు ఆకాశానికి అంటడంతో సామాన్య ప్రజలు బియ్యం కొనలేము బాబోయ్ అంటున్నారు. మేలు రకమైన సోనా రకం బియ్యం క్వింటాల్ 5150 రూపాయలకు అమ్మడవుతున్నాయి. ఆర్యన్ ఆర్ రకం బియ్యం ఐదు వేలకు అమ్మడుతున్నాయి. ప్రజలు రైతులు దగ్గర కొనే బియ్యానికి మొగ్గు చూపడంతో బియ్యం ధరలు పెరిగాయి. వ్యాపారస్తులు వద్ద బియ్యం ధరలు తక్కువ రేటుకు ఉన్నప్పటికీ రైతులు వద్ద కొనే బియ్యం అధిక ధరలతో ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. టీబీ డ్యాంలో నీటి ప్రవాహం లేకపోవడంతో బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయని ప్రజలు వాపోయారు. స్థానికంగా ఉన్న ఐదు రైస్ మిల్లులో రైతులు,వ్యాపారస్తులు బియ్యాన్ని ఆడిస్తున్నారు. బియ్యం బస్తాలను కొనుగోలు చేయడానికి ఉద్యోగులు వ్యాపారస్తులు ప్రజలు దూర ప్రాంతాల నుండి వచ్చి అధిక ధరలు చెల్లించి బియ్యం తీసుకెళ్తున్నారు. బియ్యం ధరలు ఇలాగే కొనసాగితే క్వింటాల్ 6000 వరకు అమ్ముడైతాయని ప్రజలు వాపోతున్నారు. నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ధరలు పెరగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

ఎస్టియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కర్నూలు నగరంలో సలాం ఖాన్ ఎస్టియు భవన్ లో జరిగిన ఎస్టీయూ జిల్లా వార్షిక కార్యవర్గ సమావేశంలో కౌతాళం, ఆదోని ప్రాంతాలకు చెందిన ఎస్టీయు ఉపాధ్యాయులను జిల్లా కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమని ఎస్టీయు ఆదోని మండల సమితి సభ్యులు రామకృష్ణ,సుధాకర్ బాబు, షేక్షావలి పలువురు ఆదివారం ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా సుంకన్న,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా రామాంజ నేయులు,రాష్ట్ర కౌన్సిలర్ మహాదేవప్ప,జిల్లా కార్యదర్శిగా గోపాల్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించే దిశలో కృషి చేస్తారని వారు అభిప్రాయం చేశారు.జిల్లా కమిటీలో కొత్త వారికి స్థానం కల్పించడం నూతన అధ్యాయానికి నాంది పలకడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : జీవో నెంబర్ 512ను రద్దు చేయాలని న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు ప్రధాన కార్యదర్శి ఎంవి చక్రపాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైటిల్ యాక్టివ్ 2022 సంవత్సరం జీవో నెంబర్ 512 రద్దు చేయాలని న్యాయవాదులు శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని వారు హెచ్చరించారు. సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న జీవో 512 రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తూ ఉంటామని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 512 రద్దు చేసేంతవరకు ఆందోళన చేపడతామని వారి తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర–అవుకు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథంలోని ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది అని బనగానపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఇన్చార్జి తహసిల్దార్ పోతుల ప్రసాద్ బాబు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న భూ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా, కాటసాని ఓబుల్ రెడ్డి, కాటసాని తిరుపాల్రెడ్డి, దుగ్గిడి రవీంద్రనాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన పేద రైతులకు 244 మందికి భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాలు అందించడం జరిగిందని అన్నారు. అలాగే చెర్లోపల్లిలో 173, కునుకుంట్లలో 89, సింగనపల్లిలో 65, సంఘ పట్నంలో 59, మంగంపేటలో 39 మంది రైతులకు భూ పంపిణీకి పట్టాల సిద్ధంగా ఉన్నాయని అన్నారు. పేదింటి రైతుల సొంత భూమి కల నేటితో నెరవేరుతుందని అన్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ భూ పట్టా ద్వారా వ్యవసాయ లోను, పంట నష్టం, ఇన్సూరెన్స్, రైతు భరోసా లాంటి వి పొందవచ్చని అన్నారు. అవుకు పట్టణంలో 200 ఇంటి పట్టాలు పంపిణీ చేశామని, మరో 400 ఇంటి పట్టాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కోటి 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించామని మరో 75 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. పట్టణంలో వివాహాది శుభకార్యముల కోసం కోటి 20 లక్షలతో కళ్యాణమండపం నిర్మిస్తున్నామని అన్నారు. రెండు లక్షల 50 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నీళ్ల ట్యాంకు నిర్మాణం పూర్తి అయిందని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఒకప్పుడు అవుకు ఆసుపత్రిలో డాక్టర్లు సరిగా ఉండేవారు కాదని నేడు అయిదుగురు డాక్టర్లతో ప్రజలకు నిత్యం వైద్యం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో చల్లా చరణ్ రెడ్డి, మద్దిలేటి గౌడ్, అవుకు మండల బలిజ సంఘం అధ్యక్షుడు కంపిలి నారాయణ, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ ఏ కే జిలాని, మత్తేసా, వీఆర్వోలు చంద్రహాస్ రెడ్డి,మల్లికార్జునరెడ్డి, సీఐ తిమ్మారెడ్డి ఎస్సై విష్ణు నారాయణ, మహిళలు, కార్యకర్తలు ,అభిమానులు, వాలంటరీలు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు మహిళలకు కరాటే సాధన అవసరం

సెండ్ జోసఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శాంత

విశాలాంధ్ర – కర్నూలు : కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో ఆదివారం నాడు మహిళ సాధికారిక విభాగం ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించినట్లు మాస్టర్ టి. శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శాంత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఈ రోజుల్లో కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం ఆరోగ్యం పెంపొందించుకోవడానికి ప్రతిరోజు క్రమం తప్పకుండా శిక్షణను తీసుకోవాలని , చదువుతోపాటు మీకు నచ్చిన క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం కలర్ బెల్టులు సాధించిన విద్యార్థినీలకు బెల్టులను మరియు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ బెల్ట్ టెస్ట్ లో 24 మంది విద్యార్థినులు పాల్గొన్నారని కరాటే మాస్టర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ ఎస్.షహనాజ్ బేగం, విభాగ సభ్యులు పి.ఆర్మీలి,వి.శ్వేత,ఎస్.సల్మా సుల్తానా,కె.చైతన్య లక్ష్మి, పృద్వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరరక్షణకై పాటుపడాలి

విశాలాంధ్ర – కర్నూలు లీగల్ : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కర్నూలులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర న్యాయవాదులు ప్రజా సంఘాలు వారు పాల్గొని ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు మానవ హక్కులు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తూ మహిళలు, పిల్లలు వృద్ధులు అని చూడకుండా హింసిస్తూ చంపేస్తున్నారు.యుద్ధాలు ఎక్కడ జరిగిన సామాన్య ప్రజలు బలైతున్నారని ఇలాంటివి ఎక్కడ జరిగిన మానవ హక్కులు ఉల్లంఘించిన వారౌతారని, తక్షణమే ప్రపంచ దేశాలు మానవ హక్కుల పరరక్షణకై పాటుపడాలని లేని యెడల మానవ జాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అని తెలిపారు. అలాగే ప్రజావ్యతిరేక చట్టాల నిర్మూలన కై ప్రతి ఒక్కరి చేయి, చేయి కలిపి ఉద్యమించాలని, ఆంధ్ర ప్రదేశ్ లో రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన లాండ్ టైటిల్ ఆక్ట్ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది తేజోవతి, ఓంకార్, ఎమ్మార్ కృష్ణ, ఓపిడిఆర్ జిల్లాఅధ్యక్షులు కర్ణాకర్, కార్యదర్శి ఆర్.నరసింహులు, షాబుదీన్, బాబుసాహెబ్, మా భాష, ఖాదర్ బాషా, మదన్ రెడ్డి, నాగన్న, బదల్ లక్ష్మీనారాయణ, ప్రజానాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రతి మనిషి మానవత విలువలతో జీవించాలి

విశాలాంధ్ర – కౌతాళం : జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాను సందర్శించిన ఢిల్లీ ఖాజా నిజాముద్దీన్ ఔలియా పీఠాధిపతి సయ్యద్ కాజా మొహమ్మద్ సామి దర్గాలు సందర్శించారు. అనంతరం ఖాదర్ లింగ స్వామి పీఠాధిపతి సయ్యద్ఖాదర్ బాషా,ధర్మకర్త సయ్యద్ మున్నాపాషా సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతిహాలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయు రారోగ్యాలతో, కులమతాలకు అతీతంగా కౌతాళం ఖాదర్లింగస్వామి సన్నిధిలో ప్రతిఒక్కరూ పాల్గొనడం చాలా ఆనంద దాయకమన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన మస్జిద్ ఏ హదీర్ చూసి వారు ప్రత్యేక గ్రంథం కురాన్ను అందించారు. కార్యక్రమంలో భక్తులు మురీదులు, ఆయా మసీదుల పెద్దలు పాల్గొన్నారు.

బహుజన గర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర – కర్నూలు లీగల్ : స్థానిక కర్నూలు నగరంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బహుజన గర్జన సభ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 13న కర్నూలులో ఏఎన్ఆర్ ఫంక్షన్ హాలులో (నమస్తే ఫంక్షన్ హాల్) జరిగే బహుజన గర్జన సభను విజయవంతం చేయాలని కర్నూలు నియోజకవర్గం నలుమూలల నుండి భారీ ఎత్తున నాయకులను కార్యకర్తలను తరలించి సభను జయప్రదం చేయాలని కోరడం జరిగినది.

ఓటరు జాబితా సమగ్రంగా విచారించాలి

విశాలాంధ్ర – వెల్దుర్తి : ఓటర్ జాబితాను సమగ్రంగా విచారించాలని పత్తికొండ నియోజకవర్గం ప్రత్యేక అధికారి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్న వాటిని గుర్తించి ఓటరు అభిప్రాయం మేరకు ఒకే ఓటు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ నమోదు, సవరణ, తొలగింపులపై దరఖాస్తులను విచారించి ఎన్నికల అధికారికి పంపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరాముడు, ఎంఈఓ2, రమేష్, ఆర్ ఐ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం

విశాలాంధ్ర – దేవనకొండ : రక్తదానం ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడుతోందని ఆదివారం దేవనకొండలోని గ్రామ పంచాయతీలో మీసేవ నిర్వాహకులకు వీరేష్, జగదీశ్,మధుసూదన్ గౌడ్ల ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిర కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడవచ్చునని తెలియజేశారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు కార్యక్రమానికి మండల ప్రజలు , యువత స్వచ్ఛందంగా పాల్గొని 155 మంది పైగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.

ఈకార్యక్రమంలో మండల ప్రజలు, యువత, అక్షయ బ్లడ్ బ్యాంక్ స్టాఫ్, చిదంబర గౌడ్ , సాయి, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో మొదటి స్థానంలో ఎల్ఐసి

ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్

విశాలాంధ్ర – నందికొట్కూరు : పాలసీదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నందికొట్కూరు పట్టణంలో జీవిత బీమా పాలసీదారుల కొరకై కలెక్షన్ పాయింట్ ను ప్రారంభించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ దాని సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో జోనల్ మేనేజర్ క్లబ్ మెంబర్ సగినేల స్వామిదాస్ ఏర్పాటు చేసిన జీవిత బీమా పాలసీదారుల కలెక్షన్ పాయింట్ ను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ శెట్టి, విశ్రాంత ఎస్ఐ పెరుమాళ్ళ జాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసి నాలుగో స్థానంలో ఉందని భారతదేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం ఎల్ఐసి లో 30 కోట్ల పాలసీదారులు ఉన్నారని 24 ప్రైవేట్ కంపెనీలు ఉన్నప్పటికీ దేశంలోనే ఎల్ఐసిదే నెంబర్ వన్ గా నిలిచింది అన్నారు. ఆస్ట్రేలియా దేశంలో ఎంతమంది జనాభా ఉన్నారో అంతమంది కస్టమర్స్ లు ఎల్ఐసి లో ఉన్నారన్నారు. ఎల్ఐసి లో 42 లక్షల వేల కోట్లు రిజర్వ్ ఫండ్ ఉందన్నారు. దేశం మొత్తం మీద 2048 బ్రాంచ్ లలో ఎల్ఐసి విస్తరించినట్లు తెలిపారు. దేశంలో కస్టమర్ల అందరికీ ఎల్ఐసి సేవలందిస్తుందన్నారు. ఆధునిక టెక్నాలజీలో రెండో స్థానంలో నిలిచిందని వినియోగదారుల సేవా కేంద్రంలో పాలసీదారులు ఎనీ టైం పాలసీలు కట్టుకోవచ్చు అన్నారు. పాలసీదారులు ఆత్మకూరుకు వెళ్లకుండా నందికొట్కూరు లోనే సేవలు వినియోగించు కోవచ్చు అన్నారు.సగినేల స్వామి దాస్ డివిజన్ స్థాయి నుండి జోనల్ మేనేజర్ క్లబ్ మెంబర్ స్థాయికి ఎదిగి పాలసీదారులకు నిత్యం సేవలందిస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ముందుకు వెళున్నారని బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. కలెక్షన్ పాయింట్ ప్రారంభించిన వెంటనే పశుసంవర్ధక శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ పెరుమాళ్ళ నాగన్న ఎల్ఐసి లో 10 లక్షల చెక్కును డిపాజిట్ చేయడం జరిగిందని డిపాజిట్ చేసిన వ్యక్తికి మున్సిపల్ చైర్మన్ దాసీ సుధాకర్ రెడ్డి దుశ్శాలతో సన్మానించారు. ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పెరుమాళ్ళ నాన్నను అభినందించారు. అనంతరం జోనల్ మేనేజర్ క్లబ్ మెంబర్ సగినేల స్వామి దాస్ చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ దాని సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ శెట్టి, విశ్రాంత ఎస్సై పెరుమళ్ళ జాన్ లకు పూలమాలవేసి దుశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ లాలు ప్రసాద్, ఎల్ఐసి ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాభివృద్ధిని గాలికొదిలేసింది

విశాలాంధ్ర – కోడుమూరు : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని సామాజిక వేత్త,మల్లేల గ్రూపు అధినేత డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు అన్నారు.జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) అధ్యక్షుడు బిసి నాగరాజుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నుంచి బయలుదేరి 3వ రోజు 100కి.మీ వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర ఆదివారం కోడుమూరు పట్టణం చేరుకుంది.ముందుగా పట్టణానికి చేరుకున్న వికలాంగుల పోరుబాట యాత్రకు కోడుమూరు మండల వికలాంగుల సంఘం నాయకులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి ఎల్లప్ప,టిడిపి ఇంచార్జ్ ఆకేపోగు ప్రభాకర్,గ్రామ సర్పంచి భాగ్యలక్ష్మి, సీనియర్ టిడిపి నాయకులు కే హేమాద్రిరెడ్డి,కేఈ రాంబాబు,కేఈ మల్లికార్జున గౌడ్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య,నాగేష్,సిపిఎం గఫర్ మియ్య తదితరులు పాల్గొని వికలాంగుల పోరుబాట యాత్రకు సంఘీభావం తెలిపారు.అక్కడి నుంచి బయలుదేరిన వికలాంగుల పోరుబాట యాత్ర ర్యాలీ అంపయ్య సర్కిల్ మీదుగా పాతబస్టాండ్ లోని కోట్ల సర్కిల్ చేరుకుంది.ఈ సందర్భంగా ఆల్ఫ్రెడ్ రాజు,బి ఎల్లప్పలు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు 4శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.వికలాంగులకు ఇంటి స్థలాలిచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) అధ్యక్షుడు బిసి నాగరాజు మాట్లాడుతూ వికలాంగుల హక్కులు,చట్టాలు, రాయితీ,రిజర్వేషన్ల సాధన కోసం, వికలాంగుల సమస్యలు, పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి వికలాంగుల ఆవేదనను తెలిపేందుకు ఈ వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర అని చెప్పారు.అలాగే టిడిపి ఇంచార్జ్ ఆకేపోగు ప్రభాకర్, సర్పంచి భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.వికలత్వ వైకల్యంతో బాధపడుతున్న అసలైన వికలాంగులకు సాయం అందించని ప్రభుత్వములోని పెద్దలే అసలైన అంగవైకల్యం చెందినవారని పేర్కొన్నారు.జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాలి ఆంధ్రయ్య,సిపిఎం కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వికలాంగుల హక్కులను,చట్టాలను,రాయితీ, రిజర్వేషన్లను అమలుపరచడంలో ప్రభుత్వం పూర్తిగా చిత్తశుద్ధిని కోల్పోయిందని పేర్కొన్నారు. అనంతరం కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న జెండా ఊపి యాత్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విహెచ్ పిఎస్ కార్యవర్గ సభ్యులు బిసిసోమన్న,టిడిపి నాయకులు రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరిస్తాం- బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర –బనగానపల్లె : గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తామని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువుపల్లిలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన కార్తిక వనభోజనం కార్యక్రమంలో బీసీ ఇందిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామం చేరుకోగానే గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఇందిరమ్మ మాట్లాడుతూ అన్ని కులాల ఐక్యమత్యంగా గ్రామ అభివృద్ధి కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని చామంతి తోటను పరిశీలించారు. కార్యక్రమంలో శరత్, కే మద్దిలేటి, షేక్షావలి, వెంకటసుబ్బయ్య, పెద్ద భాష, మధు, మద్దిలేటి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే స్థానిక పెండేకంటి నగర్లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు టీడీపీ పథకాలపై అవగాహన కల్పించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ కి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యే గా బీసీ జనార్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు చంద్రబాబును సీఎంగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు.

వేద ఘోషతో తుంగభద్ర నది తీరం..!

విశాలాంధ్ర – కర్నూలు క్రైం : స్థానిక సంకల్ బాగ్ హరి హర క్షేత్రంలో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, భవాని రామలింగేశ్వర స్వామి వార్లకు విశేషంగా పంచామృత అభిషేకం అర్చన అనం తరం, ధాత్రి పూజలు నిర్వహించారు. మహిళలకు పిల్లల కు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమం లు నిర్వహిం చారు. ప్రత్యేక ఆకర్షణ గా అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రం వారిచే నిర్వహించబచున్న శంకర వేద విద్యాలయం విద్యార్థులచే చతుర్వేద స్వస్తి అహుతులను ఆకట్టుకొన్నది. 2000 మంది బ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర రావు, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కల్కూర, కరివేన సత్రం కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్, కె వి సుబ్బారావు ,తాళ్లపాక నటరాజ్, ఇస్కాల సురేష్ కుమార్, మాధవప్రభు,ప్రాణేష్,సముద్రాల శ్రీధర్, కే.జి. ప్రభాకర్, ఉమేష్, రామ మనోహర్, దేవి ప్రసాద్, పద్మనాభరావు, ఆదోని బ్రాహ్మణ సంఘం కార్యదర్శి దేసాయి చక్రి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర – హొళగుంద : మండలంలోని నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయం కార్తీక మాసం 4 ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది పూజారులు జయమలప్ప స్వామి మల్లికార్జున స్వామి వారిచే స్వామివారికి జలాభిషేకం పసుపు బండారార్చన పంచామృత అభిషేకం రుద్రాభిషేకం మంగళహారతి తో పూజించారు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి భక్తులు స్వామివారి మెట్లకు పసుపు బండారాన్ని భక్తితో అంటించి గిరి పైకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు దూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

చట్టాలపై అవగాహనతోనే భాదితులకు న్యాయం చేయవచ్చు

విశాలాంధ్ర – నంద్యాల: చట్టాలపై అవగాహన వుంటే బాధితులకు న్యాయం చేయవచ్చని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. నంద్యాల తాలూకా స్టేషన్ ఎదురుగా వున్న సుబ్రహ్మణ్యం కాంప్లెక్స్ లో మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా జై భీమ్ హ్యూమన్ రైట్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పది రూపాయల వైద్యాన్ని అందిస్తున్న నూరి పరి, న్యాయవాది రామచంద్రరావు, డాక్టర్ బాబన్, కొమ్ముపాలెం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, విజయ్ కుమార్, కౌన్సిలర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ హక్కులు కాపాడుకోవడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా జై భీమ్ హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీని ఎన్నుకొని వారికి నియామక పత్రాలు అందజేశారు. నంద్యాలలో జై భీమ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రజలకు సేవలందించి ప్రజా సేవే పరమావాదిగా పనిచేయాలని సూచించారు.పబ్బతి రవి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి మనిషి తన హక్కులను కాపాడుకునేందుకు మా వంతు కృషిచేసి అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరింపజేసి బాధితులకు న్యాయం చేయిస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిడతల సుధాకర్, బి.సాయి జయంత్, ఎస్.నగేష్, వై.జాషువా, ఎన్.సందీప్, రంగస్వామి, డి సురేష్ చౌదరి, కలాం, సుబ్రహ్మణ్యం, బి.ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.